



ప్రభాత **సూర్య**

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

17-12-2025

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 105

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


### నరేగా రద్దు..పార్లమెంటు

# ముందుకు కొత్త చట్టం

- వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్
- బిల్లుపై భగ్గుమన్న విపక్ష సభ్యులు.పోడియం వద్ద నిరసన
- ప్రభుత్వ తీరును ఏకి పారేసిన కాంగ్రెస్ ఎంపి ప్రియాంక
- గాంధీ పేరు మార్డంపై మండిపడ్డ శశిథరూర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా విపక్ష సభ్యుల వాకౌట్

**న్యూఢిల్లీ,( సూర్య ప్రతినిధి ):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ఎంజీ నరేగా రద్దుపై పార్లమెంటులో తీవ్ర గందరగోళం చెలరేగింది. నరేగా రద్దును నిరసితిస్తూ విపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. ఇది గాంధీని అవమానించడమేనని అన్నారు. నరేగా స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన 'వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) (వీబీ–జీ రామ్ జీ) బిల్లు- 2025'ను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు.



2లో



### ఐపీఎల్ వేలంలో రూ.25 కోట్ల ధర పలికినా... గ్రీన్‌కు దక్కేది రూ.18 కోట్లే!

- రికార్డు స్థాయిలో రూ. 25.20 కోట్లకు అమ్ముడైన కామెరాన్ గ్రీన్
- ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా రికార్డు
- కొత్త నిబంధన ప్రకారం చేతికి అందేది మాత్రం రూ. 18 కోట్లే
- అదనపు మొత్తాన్ని ఆటగాళ్ల సంక్షేమానికి వినియోగించనున్న బీసీసీఐ

2లో

### దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది

కామారెడ్డి జిల్లా బాధితులకు కెటిఆర్ పరామర్శ

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

### అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం

### ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం

- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ, ( సూర్య ప్రతినిధి ):** హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో

2లో



# ఎంజి నరేగా పేరు మార్చడం దారుణం

- గాంధీ పేరును తొలగించాలన్న కుట్ర
- దీనిపై దేశవ్యాప్త ఆందోళనలకు దిగుతాం
- కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**న్యూఢిల్లీ,( సూర్య ప్రతినిధి ):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ – జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు

2లో



### నేడు మూడో విడత పంచాయితీ

# సమరం

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నం కౌటింగ్..వెంటనే ఫలితాల ప్రకటన
- నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్

# కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి



- పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి
- రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి
- సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి ):** కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2లో

# ధ్వజస్తంభాల కోసం దివ్యవృక్షాల వనం

- పలమనేరులో వంద ఎకరాల్లో పెంపకం
- టీటీడీలోని 31 విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు
- పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మాణానికి అదనంగా రూ.48 కోట్లు
- ముంబాయిలోని బాంద్రాలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం
- అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్
- జగిత్యాల జిల్లా కొండగట్టులో వసతిగృహాల నిర్మాణం
- • టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు



### సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు

# భారత పాస్‌పోర్టు

### అతను హైదరాబాద్ వాసిగా పేర్కొన్న పోలీసులు

### స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలోనే నివాసం

**హైదరాబాద్, ( సూర్య ప్రతినిధి ):** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు

2లో



### ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత

# లక్ష్యాల సాధన

- వైద్యారోగ్య రంగంలో ప్రమాణాలకు పెద్దపీట
- ప్రజల జీవన ప్రమాణ్యాలు పెంచే యత్నం
- సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు
- వైద్యా ప్రముఖులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

6లో

**అమరావతి,( సూర్య ప్రతినిధి ):** వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి

సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.జీహెచ్‌ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

# ధ్వజస్తంభాల కోసం దివ్యవృక్షాల వనం

(మొదటి పేజీ తరువాయి)

**తిరుమల,( సూర్య ప్రతినిధి ):** దేశంలోనీ అన్ని ఆలయాలకు టీటీడీ నుంచి ధ్వజస్థంభాలు ఇవ్వడానికి 100 ఎకరాల్లో ఉద్యానవణం ఏర్పాటు చేయాలని టీటీడీ పాలక మండలి సమావేశంలో నిర్ణయించారు. టిటిడి ఆలయాలకు ధ్వజస్తంభం, రథాలు తయారు చేసేందుకు పలమనేరులో 100 ఎకరాలలో దివ్య వృక్షాలు పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. సమావేశం అనంతరం పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైర్మన్ బీఆర్ నాయుడు మీడియా సమావేశంలో వివరించారు. పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మాణానికి అదనంగా రూ.48 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. టీటీడీలోని 31 విద్యా సంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముంబాయిలోని బాంద్రాలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం చేపడతామని.. అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. టౌన్ షిప్‌లో వసతి సదుపాయంతో పాటు అన్నప్రసాద సముదాయం, ఇతర వసతులు భక్తులకు కల్పిస్తామని అన్నారు. కాటేజ్ డోనార్ స్కీంలో మార్పులకు ఆమోదం తెలిపామన్నారు. పద్మావతి కాలేజీలో అదనంగా 270 సీట్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని.. . టీటీడీలోని నాలుగు కేటగిరిలలోని 60 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. తిరుపతిలోని పలు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. శ్రీవారి పోటులో 18 సూపర్‌వైజ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. తిరుమలలోని వీధులకు పేర్లు పెట్టేందుకు కమిటీ నియామకం జరిగిందన్నారు. టీటీడీలోని కాలేజ్‌లలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లోని 62 మంది పరిచారక, అర్చకులు జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదనంగా ఓ సన్నిధి గొల్ల నియమానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాలిబాటలో అనుభవమున్న 18 మంది అధికారుల నియామకానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా తలకోనలోని శ్రీ సిద్దేశ్వర స్వామివారి ఆలయ పునః నిర్మాణ పనులలో భాగంగా రెండవ దశలో రూ.14.10 కోట్లు మంజూరుకు నిర్ణయించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఉన్న 2100 హాస్టల్ సీట్లకు అదనంగా మరో 270 హాస్టల్ సీట్లు పెంచాలని నిర్ణయించారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో నాలుగు కేటగిరిలలో ఖాళీగా ఉన్న 60 పోస్టులకు ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా త్వరలో భర్తీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుపతిలో టీటీడీ నిర్వహిస్తున్న రోడ్ల నిర్వహణ, మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు.

# ఎంజి నరేగా పేరు మార్చడం దారుణం

తొలగించడం ఆర్‌ఎస్‌ఎస్ – బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర – రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మహాత్మా గాంధీ పేరును చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు. పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు.

## ఐపీఎల్ వేలంలో
## రూ.25 కోట్ల ధర పలికినా... గ్రీన్‌కు దక్కేది రూ.18 కోట్లే!

ఐపీఎల్ వేలం చరిత్రలోనే సరికొత్త రికార్డు నమోదైంది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఏకంగా రూ. 25.20 కోట్లకు కొనుగోలు చేసింది. దీంతో ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. అయితే, వేలంలో రికార్డు ధర పలికినప్పటికీ, అతనికి ఈ పూర్తి మొత్తం అందదు. ఐపీఎల్ కొత్త నిబంధన ప్రకారం గ్రీన్ చేతికి వచ్చేది రూ. 18 కోట్లు మాత్రమే. గత ఏడాది ఐపీఎల్ ప్రవేశపెట్టిన 'గరిష్ఠ రుసుము' (%ఝుఇఅఎబఎ టవవ%) నిబంధనే దీనికి కారణం. మినీ వేలంలో కొందరు విదేశీ ఆటగాళ్లు డిమాండ్–సప్లై వ్యత్యాసాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఫ్రాంచైజీలు ఆందోళన వ్యక్తం చేయడంతో ఈ రూల్ తీసుకొచ్చారు. దీని ప్రకారం, మినీ వేలంలో ఒక విదేశీ ఆటగాడికి గరిష్ఠంగా రూ. 18 కోట్లకు మించి చెల్లించకూడదు. ఒకవేళ వేలంలో అంతకుమించి ధర పలికితే, ఆ అదనపు మొత్తాన్ని (ఇక్కడ రూ. 7.20 కోట్లు) బీసీసీఐ ఆటగాళ్ల సంక్షేమానికి వినియోగిస్తుంది.ఈ వేలంలో గ్రీన్.. తన సహచర ఆటగాడు మిచెల్ స్టార్క్ (రూ. 24.75 కోట్లు, 2024లో కేకేఆర్) రికార్డును అధిగమించాడు. ఐపీఎల్ చరిత్రలో ఓవరాల్‌గా అత్యంత ఖరీదైన ఆటగాళ్ల జాబితాలో రిషబ్ పంత్ (రూ. 27 కోట్లు), శ్రేయస్ అయ్యర్ (రూ. 26.75 కోట్లు) తర్వాత గ్రీన్ మూడో స్థానంలో నిలిచాడు.కామెరాన్ గ్రీన్ 2023లో ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత 2024 సీజన్‌లో ట్రేడింగ్ ద్వారా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరఫున ఆడాడు. గత సీజన్‌లో 13 మ్యాచ్‌లలో 255 పరుగులు చేయడంతో పాటు 10 వికెట్లు పడగొట్టాడు.

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు.

# నరేగా రద్దు..పార్లమెంటు ముందుకు కొత్త చట్టం



ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇది ఎంజీ నరేగా చట్టాన్ని బలహీనపర్చడమేనని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాల పేర్లను మార్చడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న పని. అయినా కేంద్రం మారుస్తూనే ఉంది. పథకాల పేర్లను మార్చడం అంటే మోదీ ప్రభుత్వానికి ఎందుకంత ఇష్టమో అర్థం కావట్లేదని అన్నారు. ఎంజీ నరేగా చట్టం పేద ప్రజలకు 100 రోజుల ఉపాధి హామీ కల్పిస్తోంది. ఈ కొత్త బిల్లుతో ప్రస్తుత చట్టాన్ని బలహీనపర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లులో ఒకటో, రెండో కొత్త విషయాలు చేర్చారు. పని దినాలను పెంచారు. అంతేగానీ.. వేతనాన్ని పెంచారా అని ప్రియాంక ప్రశ్నించారు. గతంలో గ్రామ పంచాయతీలు ఈ పథకం కింద పని చేయించేవి. ఇప్పుడు కొత్త బిల్లుతో పంచాయతీలకు ఆ హక్కును దూరం చేస్తున్నారు. ఇక, ఈ బిల్లుతో ఉపాధి హామీ పథకంపై కేంద్రం నియంత్రణను పెంచి, నిధులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరి ఇష్టానుసారం గానో బిల్లులను ఆమోదించుకుంటామంటే కుదరదు. ఈ బిల్లును తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక అన్నారు. ప్రియాంక మాట్లాడుతుండగా.. ట్రెజరీ బెంచ్‌లో కొందరు 'ఫ్యామిలీ' అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనికి ఆమె స్పందిస్తూ.. మహాత్మా గాంధీ మా కుటుంబానికి చెందిన వ్యక్తి కాదు కానీ, మా కుటుంబసభ్యుడితో సమానం. గాంధీజీని యావత్ దేశం అలాగే భావిస్తోందని కౌంటర్ ఇచ్చారు. అనంతరం టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ మాట్లాడుతూ రాముడి పేరుతో కేంద్రం దోపిడీకి పాల్పడుతోందని దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, విపక్షాల ఆరోపణలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ తిప్పికొట్టారు. మహాత్మాగాంధీ అంటే తమకు ఎంతో గౌరవమని, ఆయన సిద్ధాంతాలను తమ ప్రభుత్వం పాటిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వాల కంటే మోదీ సర్కారు ఎంతో కృషి చేసిందని తెలిపారు. పేదల సంక్షేమం, ఉపాధి పెంపు కోసమే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ బిల్లుపై లోక్‌సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. కేంద్రం తీరును నిరసిస్తూ విపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. అనంతరం గాంధీజీ ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా ఈ బిల్లును వ్యతిరేకించారు. ఈ పథకానికి గాంధీ పేరును తొలగించడం అనైతికమని అన్నారు. అంతేగాక, రాముడి పేరును అపవిత్రం చేయొద్దంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం కూడా థరూర్ ఈ పేరు మార్పుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ఎంజీనరేగా పేరు మార్చి.. కేంద్రం కొత్తగా జీ రామ్ జీ బిల్లు తీసుకురావడంపై జరుగుతున్న వివాదం దురదృష్టకరం. గ్రామ స్వరాజ్ సిద్ధాంతాలు, రామరాజ్య ఆదర్శాలు ఎన్నటికీ ఒకదానితో ఒకటి పోటీపడేవి కాదు. గాంధీజీ దృక్పథానికి అవి రెండు మూల స్తంభాల్లాంటివి. ఇప్పుడు పథకానికి పేరు మార్చడం అంటే ఆయన ఆదర్శాలను విస్మరించినట్లే. ఆయన వారసత్వాన్ని అగౌరపర్చే ప్రయత్నం చేయొద్దని థరూర్ అన్నారు.శశిథరూర్ గత కొంతకాలంగా కాంగ్రెస్‌తో విభేదిస్తూ మోదీ ప్రభుత్వంపై బహిరంగంగానే ప్రశంసలు కురిపిస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో సొంత పార్టీ నేతల ఆగ్రహానికి గురవుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా బిల్లు విషయంలో కాంగ్రెస్‌కు మద్దతుగా మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.



# దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,( సూర్య ప్రతినిధి ):** గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చినట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదని హెచ్చరించారు. భారతి, బాలరాజులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదుచేయాలన్నారు. ఆస్పత్రి పాలైన వారి కుటుంబాని ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేండ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తకలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడు తున్నారని చెప్పారు. సూర్యాపేట, నల్లగొండలో బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేసి మూత్రం తాగించారన్నారు.

# సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు భారత పాస్‌పోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడించింది. ఇక్కడే బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ సంబంధాలు ఉన్నాయని, ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడని తెలిపింది. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులు తెలిపారని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది. సిడ్నీలోని బోండీ బీచ్‌లోఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు.

# రవీంద్రభారతిలో గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు సరికాదు

## టీ ఆర్ఎస్(డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ




**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ లో జన్మించి చెన్నైలో స్థిరపడ్డ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా దుర్మార్గమైన చర్య గా టీఆర్ఎస్(డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ అభివర్ణించారు.ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం తెలుగు చలనచిత్ర రంగానికి అందించిన సేవలను మరువలేము అదే సందర్భంలో ఆయన జన్మించిన ఆంధ్రప్రదేశ్లో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉంటే స్వాగతించే వాళ్ళం. మన తెలంగాణలో అందెశ్రీ గద్దర్ కొండా లక్ష్మణ్ బాపూజీ అమరుడైన శ్రీకాంతాచారి పోలీస్ కృష్ణయ్య కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేస్తే స్వాగతించే వాళ్ళం. అభినందించే వాళ్ళం. ఆప్యాయంగా గుండెల్లో పెట్టుకునే వాళ్ళమని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్ర పెత్తందారీ వ్యవస్థ కొనసాగుతుంది. కాంట్రాక్టులు కూడా ఆంధ్ర వారికి అప్పజెప్పడం జరిగింది. మంత్రి పదవులు కూడా సమైక్యవాదులకే అప్పజెప్పడం జరిగింది. తెలంగాణ వస్తే రామోజీ ఫిలిం సిటీని 1000( వేయి) నాగళ్ళతో దున్నుతామన్నా కెసిఆర్ మాట ఏమైంది? తెలంగాణ వస్తే ఆంధ్ర విద్యా సంస్థలు ఉండవు కేవలం తెలంగాణ విద్యాసంస్థలు ఉంటాయి అని చెప్పిన కేసీఆర్ మాట ఏమైనది అని ప్రశ్నిస్తున్నాం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సమైక్యవాదుల చేతిలో కీలుబొమ్మగా మారి వారికే ఉన్నత పదవులు ఇవ్వడం జరిగింది. ఆంధ్ర గుత్తాధిపత్యాన్ని చాటి చెప్పడం జరిగింది. అదేవిధంగా తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించకుండా వారికి అన్యాయం చేస్తూ సమైక్యవాదుల చేతిలో గుత్తాధిపత్యానికి ప్రాతినిధ్యం వహిస్తున్న చేతిలో కీలుబొమ్మగా మారిపోయిందన్నారు. మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మన నీళ్లు మనకు లేవు. మన నిధులు మనకు లేవు. మన నియామకాలు మనకు లేవు. పైగా మనము సృష్టించిన తెలంగాణ తల్లిని మార్పు చేస్తాం. టీ ఎస్ ను టీజీ గా మారుస్తాము.సమైక్య ఆంధ్రప్రదేశ్ లోనే మన పరిపాలన సాగుతున్నట్లుగా అనిపిస్తుంది. ఇది చాలా బాధాకరమైన విషయం. అందుకే టిఆర్ఎస్ ( డి )పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహాన్ని రవీంద్ర భారతి నుండి తీసివేసి వేరేచోట ఏర్పాటు చేయవలసిందిగా డిమాండ్ చేశారు.

# ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణంలో మహిళలకు ఉపాధి కోర్సులు

## ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణ అధికారి వేల్పుల విజేత



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణం లో యువతకు ఉపాధి కోర్సులతో స్వయం ఉపాధి ఉద్యోగ అవకాశాలు అందిస్తున్నామని యువత సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణ అధికారి వేల్పుల విజేత ఓ ప్రకటనలో తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు క్రింది పేర్కొన్న శిక్షణా కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణలు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. ఈ క్రింది శిక్షణా కోర్సులు త్వరలోనే ప్రారంభించబడుతున్నందున అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా మహిళా ప్రాంగణ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

శిక్షణా కోర్సులు -అర్హతలు - వ్యవధి

1 .కమ్యూనిటీ హెల్త్ వర్కర్ -2 నెలలు -10వ తరగతి ఉత్తీర్ణత

2 .కంప్యూటర్-2 నెలలు- 10వ తరగతి ఉత్తీర్ణత

3. టైలరింగ్ -2 నెలలు- 8వ తరగతి ఉత్తీర్ణత

4 .బ్యూటీషియన్- 2 నెలలు -8వ తరగతి ఉత్తీర్ణత.కావున పై పేర్కొన్న శిక్షణా కోర్సులకు హాజరయ్యేందుకు ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా మహిళా ప్రాంగణం ఖమ్మం నందు ఈ నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా ప్రాంగనాధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటన లో తెలియజేశారు.అదనపు వివరాల కోసం జిల్లా మహిళా ప్రాంగణ కార్యాలయాన్ని ప్రత్యక్షంగా సంప్రదించలన్నారు.

# అచర్లగూడెం కుర్రోడు నవీన్ యాదవ్ కి ఫోటోగ్రఫీలో అవార్డుల పంట





**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అచర్లగూడెం గ్రామానికి చెందిన అమరబోయిన నవీన్ యాదవ్ చిన్నతనం నుండి ఫోటోగ్రఫీ పై ఆసక్తి పెంచుకున్నారు. నేడు ఫోటోగ్రఫీలో రాష్ట్ర జాతీయ స్థాయి పురస్కారాలు అందుకున్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగే పోటోగ్రఫీ ఎగ్జిబిషన్లకు హాజరైనారు. ఫోటోగ్రఫీ రంగంలో మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. డిసెంబర్ 13, 14 న రోళ్ళపాడు లో జరిగిన ఎనిమిదవ నేషనల్ లెవెల్ హుస్సేన్ ఖాన్ లంబాడస్ జీవనశైలిలో నిర్వహించిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్ నందు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం గ్రామం కు చెందిన నవీన్ యాదవ్ జాతీయ బహుమతి గెలుపొందారు.నాగార్జున యూనివర్సిటీ ఫోటోగ్రఫీ ప్రొఫెసర్ తమ్మ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి 100 మంది వివిధ రాష్ట్రాల నుంచి ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నగా ఈ ఫోటో పోటీలలో నవీన్ యాదవ్ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు నవీన్ యాదవ్ ను అభినందించారు.

# అసెంబ్లీ సమన్వయకర్తగా గొల్ల జాన్ నియామకం

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, తెలంగాణ క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ చైర్మన్ దీపక్ జాన్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ను అసెంబ్లీ సమన్వయకర్తగా నియమించారు. ఈ సందర్భంగాగొల్ల జాన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు నమ్మకాన్ని మమ్ము కాకుండా తన వంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేశానని, ఒక బలమైన విద్యార్థి నాయకుడు నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడిగా నిలిచానని అన్నారు.



# సర్పంచ్ ఎన్నికలలో స్వాతి బాబు అఖండ ఘనవిజయం





### గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తా

### గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన నూతన సర్పంచ్ స్వాతి బాబు

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సూర్య) :** సిద్దిపేట నియోజకవర్గం, నంగునూరు మండలం నర్మెట గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన స్వాతి బాబు ఘన విజయం సాధించారు. డిసెంబర్ 14 న జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పై 412 ఓట్ల మెజార్టీతో అఖండ విజయాన్ని సాధించారు. గ్రామ ఉప సర్పంచ్ గా కూచన్ విక్రమ్ ను వార్డ్ మెంబర్ల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తానని అన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అందరితో కలిసి సిద్దిపేట జిల్లా లో నర్మెట్ట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని అన్నారు. నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మమ్మల్ని గెలిపించిన గ్రామ ప్రజలందరికీ, బిఆర్ఎస్ పార్టీ పెద్దలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా సనాతన ధర్మాన్ని కాపాడుదాం: చింతకింది గోవర్ధన్ గౌడ్.....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య** :రాజకీయాలకతీతంగా హిందువులందరూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో కంకణ బద్ధులు అవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల పేట గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన కొయ్యల వినోద రాజా గౌడ్, గ్రామ వార్డ్ మెంబర్లు గురువారం శేరిలింగంపల్లిలోని చింతకింది గోవర్ధన్ గౌడ్ నివాసానికి విచ్చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గట్టి పోటీలోను రాజా గౌడ్ బృందం భారీ మెజారిటీతో గెలవడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అందరు కలసి కట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పరచడంతో పాటు హిందూధర్మాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం రాజాగౌడ్ తో పాటు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలసి అల్పాహారం సేవించారు.

# పాపిరెడ్డి నగర్ లోని ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలి

## పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్




**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సూర్య) :** పాపిరెడ్డి నగర్ బస్తీలోగల ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ అన్నారు. మంగళవారం బస్తిబాట కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపి రెడ్డి నగర్ డి జి ఎస్ పి డి సి ఎల్ ఎలెక్ట్రిసిటీ అధికారులు డి ఈ జన ప్రియ, ఏ ఈ పీరు నాయక్ ల తో కలిసి పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుదు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి నగర్ లోని పలు వీధులలో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ లను పరిశీలించారు. ట్రాన్స్ఫార్మర్స్ చుట్టూ కంచె, కేబులింగ్ వంటి వాటిని గుర్తించి సమస్యలను వెంటనే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె లేకుంటే తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మేనులు తులసీ రామ్, మణికంఠ లతో పాటు సీనియర్ నాయకులు వావిల్ల బుగ్గయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాములు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గుల్మొహర్ పార్క్‌లో ఘనంగా ప్రీ-క్రిస్మస్ వేడుకలు

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గుల్మొహర్ పార్క్ రెసిడెంట్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోక రక్షకుడైన యేసుక్రీస్తు జనన సందేశాన్ని చాటిచెప్పేలా ఏర్పాటు చేసిన ఆకర్షణీయమైన అలంకరణలు, సందర్శకులను ఆకట్టుకున్నాయి. శాంతి, ప్రేమల సందేశం

- ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో బైబిల్ వాక్యాలను పఠించారు. రెవరెండ్ డి. శాంసన్ పాస్టర్ ప్రసంగిస్తూ.. యేసుక్రీస్తు జననం కేవలం ఒక మతానికి పరిమితం కాదని, లోకమంతా ఐక్యతతో, శాంతి సమాధానాలతో జీవించాలనేదే ఆయన మార్గమని పేర్కొన్నారు.
- కాలనీ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం సార్ మాట్లాడుతూ.. పొరుగువారిని ప్రేమించాలన్న క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, శత్రువులను సైతం ప్రేమించగలగడమే గొప్ప విషయమని తెలిపారు.
- సేవా దృక్పథం 80 మంది సిబ్బందికి వస్త్రదానం
- పండుగ అంటే కేవలం వేడుకలే కాదని, తోటివారికి సాయపడటమేనని చాటిచెబుతూ కాలనీలో నిరంతరం సేవలందించే సుమారు 80 మంది సిబ్బందికి



(సెక్యూరిటీ గార్డులు, స్వీపర్స్, మాలీలు, వాటర్ వర్కర్స్) నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పేదలను, శ్రామికులను గౌరవిస్తూ వారిని సత్కరించడం పట్ల పలువురు అసోసియేషన్ సభ్యులను అభినందించారు.

**పాల్గొన్న ప్రముఖులు...**

- ఈ కార్యక్రమం అక్క నాగన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో:
- కాలనీ సెక్రటరీ ఆనంద్ కుమార్
- ప్రభాకర్ చారి, కుమార్, రాజు, రవి బాబు
- విక్టోరియా రాణి,షకీల్, గంగిశెట్టి రోసెలైన్

మరియు కాలనీవాసులు, క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి గీతాల ఆలాపనతో ప్రాంగణం మార్మోగింది.

- **ముగింపు:** చివరగా కాలనీవాసులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇటువంటి వేడుకల ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరియు పరస్పర గౌరవం పెరుగుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు....



# నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేసిన బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్..

**మియాపూర్ ప్రభాత సూర్య :** నిరుపేదలు, అభాగ్యులు చలి నుండి తట్టుకుని ఉపశమనం పొందడానికి తనవంతు సాయం చేయాలనే ఉద్యేశం తో మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ప్రతీ సంవత్సరం శీతాకాలం లో రగ్గులు పంపిణీ చేస్తారు. అందులో భాగంగానే ఈ సారి కూడా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గణేష్ ముదిరాజ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని బి కే ఎన్ క్లేవ్, మియాపూర్ మెట్రో స్టేషన్, రోడ్లపై నిరాశ్రయులైన నిరుపేదలకు, వృద్ధులకు, మహిళలకు, చిన్నపిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. ప్రతీ సంవత్సరం తనవంతు సాయంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి వారికి సాయం చేయాలని నిర్ణయం తీసుకుని ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు చేస్తుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రెడ్డమ్మ, రామకృష్ణ రెడ్డి, శ్రీను, రాము, గోపాల్ రెడ్డి, శేఖర్, రాములు, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు

# అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.....

### బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడ్డం మమత



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16:** నర్సాపూర్ మండలం మూసాపేట్ గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం మమత నిన్నటి రోజు వరకు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించి తను సర్పంచిగా గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామ ప్రజలకు ఆమె హామీ ఇచ్చారు. దౌల్తాబాద్ నుండి మూసాపేట వరకు బీటీ రోడ్డుపై ఉన్న గుంతలకు మరమ్మత్తులు చేస్తానని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చుతానని , గ్రామని చెత్త రహిత గ్రామంగా మారుస్తానని, గ్రామంలో మహిళలకు డెలివరీ సమయంలో ఫ్రీగా ఆసుపత్రి వరకు వాహనాని కేటాయిస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతానని, గ్రామంలో కొంత భాగానికి మంజీరా నీరు సరిపడ జరగడంలేదని అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఓసారి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. గ్రామంలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేస్తానని అన్నారు. మూసాపేట్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా తను పోటీ చేస్తుంటే తనకు మద్దతునిస్తున్న వారిపై అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకుల తో తన భర్త పై ఒత్తిడి చేయిస్తున్నారని ఆమె మీడియా ముఖంగా తెలిపారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే తన మద్దతుదారులను చాలామందిని హింసకు గురి చేస్తున్నారని మమత తెలిపారు. ఒక యువతిగా గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, తమ స్వార్థం కోసం కాకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం కోసమే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మమత అన్నారు. గ్రామ ప్రజలు ఎవరు ఎలాంటి వారో తెలుసుకొవాలని అన్నారు.నేడు జరిగే మూసాపేట్ గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని మమత గ్రామ ప్రజలను కోరారు.



# టీయూడబ్ల్యూజే రంగారెడ్డి యూనిట్ పనితీరు భేష్....

## ఏ పి మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ ప్రశంస....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జర్నలిస్టు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే యూనిట్ చేస్తున్న కృషి, పోరాటం ఎంతో గొప్పదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ అన్నారు. మంగళవారం నాడు శేరిలింగంపల్లి వచ్చిన సందర్భంగా సురేష్ ని రంగారెడ్డి జిల్లా యూనిట్ తరుపున స్వాగతం పలికి, చైర్మన్ గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా వచ్చిన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ యాసీన్, జాయింట్ సెక్రటరీ నరేష్, సభ్యులు మహేందర్, జయరాం, బస్వారాజ్, నూతల పాటి శ్రీనివాస్ చౌదరి, తదితరుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు..ఐజేయూ అనుబంధ ఏపియూడబ్ల్యూజే లో క్రియాశీలంగా ఉన్న సురేష్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా, జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఉండటం మా యూనియన్ కు శుభసూచకం అని ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.రెండు రాష్ట్రాల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నేతలకు ఆలాపటి సురేష్ అభినందనలు తెలిపారు.జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్ లను అభినందించి నూతనంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కమిటీ, శేరిలింగంపల్లి యూనిట్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.భర్త పై ఒత్తిడి చేయిస్తున్నారని ఆమె మీడియా ముఖంగా తెలిపారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే తన మద్దతుదారులను చాలామందిని హింసకు గురి చేస్తున్నారని మమత తెలిపారు. ఒక యువతిగా గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, తమ స్వార్థం కోసం కాకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం కోసమే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మమత అన్నారు. గ్రామ ప్రజలు ఎవరు ఎలాంటి వారో తెలుసుకొవాలని అన్నారు.నేడు జరిగే మూసాపేట్ గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని మమత గ్రామ ప్రజలను కోరారు.

# ప్రభుత్వ పథకాలను అమలు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.....

### కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కొర్వోల్ సుమతి శివకుమార్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16 :** నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొర్వోల్ సుమతి శివకుమార్ నిన్నటి వరకు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తన భార్యను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాగులపల్లి గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి వివిధ రకాల పనులను స్వచ్ఛందంగా నిర్వహించానని ఆయన తెలిపారు. గ్రామంలోని బిటి రహదారిపై ఉన్న గుంతలను గ్రామస్తుల సహకారంతో, అలాగే తన సొంత నిధులతో పూడ్చివేశామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు చదువుకోవడం కోసం గదులు సరిపడా లేకపోవడంతో పిల్లల తల్లిదండ్రుల సహకారంతో అలాగే తన సొంత నిధులతో ఒక గదిని నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు సంక్రాంతి పండుగ వస్తే ముగ్గుల పోటీలు నిర్వహించడం, క్రీడా పోటీలు నిర్వహించడం, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే తన భార్యను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో నాలుగు నెలలకు ఓసారి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తానని, గ్రామంలోని ఆడబిడ్డ పెళ్లికి ఐదువేల రూపాయలు నగదు అందజేస్తానని, గ్రామంలో ఆడబిడ్డ పుడితే ఆమె పేరు పై పోస్ట్ ఆఫీస్ లో రెండు వేల రూపాయలు జమ చేస్తారని, గ్రామంలో ఐదు రూపాయలకే 20 లీటర్ల ఫిల్టర్ వాటర్ అందజేస్తానని, గ్రామంలో నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ మేళా ద్వారా ఉపాధి కల్పన చేస్తానని, గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ఆడబిడ్డలకు కరాటే కోచింగ్ నిర్వహిస్తానని, గ్రామంలో యువతకు మేదో తేజస్సు పెంపొందించడానికి గ్రంధాలయం ఏర్పాటు చేస్తానని తెలిపారు. అందుకే గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం యువతకు ప్రాధాన్యత ఇచ్చి నేడు జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తన భార్యను సర్పంచ్ గా గెల్పించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు.

# జూదం ఆడుతూ పట్టుబడిన ముఠా

### 13 మంది పట్టివేత

**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** జూదం ఆడుతూ ఓ ముఠా నార్సింగి పోలీసులకు పట్టుబడింది. ఈ సంఘటన పుప్పాలగూడలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో పుప్పాలగూడ గ్రామం, ప్రెస్టీజ్ హై ఫీల్డ్స్ లో అక్రమంగా జూదం (పేకాట) జరుగుతోందని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 13 మంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి 13 కార్డుల ఆట ఆడుతున్నట్టు గుర్తించారు. విచారణలో పల్లె మహేందర్ గౌడ్, వంగేటి లక్ష్మా రెడ్డి, కొండకళ్ల జంగా రెడ్డి, నవారి ప్రతాప్ రెడ్డి, గూడ శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి యాదగిరి, మంగళారం నరేందర్ గౌడ్, పల్యా లచ్చిరామ్, మస్కురి వెంకటేష్, కోస్గి సందీప్ గౌడ్, బనూరి భూపాల్ రెడ్డి, ముత్తం అజయ్ కుమార్, కొత్వాల్ వినోద్‌గా వెల్లడించారు. వారు అందరూ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో డబ్బులపై కార్డులు ఆడుతున్నట్టు ఒప్పుకున్నారు. మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా మొత్తం నగదు రూ.2,27,140, 4 కార్డుల సెట్లు, ఉపయోగించని 6 కార్డుల సెట్లు, 13 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులందరూ స్వాధీనం చేసిన సామాగ్రిని నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. అక్రమ జూదం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# మూడవ విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16:** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.మూడవ విడతలో జిల్లాలోని కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, న్యాల్కల్, సిర్గాపూర్ మండలాల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు.ఈ మండలాల్లోని 234 సర్పంచ్ స్థానాలకు గాను 27 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 207 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరుగనుంది.అలాగే 1960 వార్డు మెంబర్ స్థానాలకు గాను 422 వార్డులు ఏకగ్రీవం కాగా, ఒక వార్డులో సింగిల్ నామినేషన్ అభ్యర్థి ఉపసంహరణ చేసుకున్న కారణంగా 1537 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.మూడవ విడత ఎన్నికలు జరగనున్న 8 మండలాల్లో మొత్తం 2,25,483 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 1,13,019 మంది పురుషులు, 1,12,456 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని ఆమె వివరించారు.పోలింగ్ నిర్వహణకు గాను 1769 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు 2477 మంది పోలింగ్ అధికారులు (%ూూ%లు), 2762 మంది ఓపిఓ లు, 8 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 351 పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వివరాలు: కల్హేర్ మండలం %-% కల్హేర్ జడ్‌పీహెచ్‌ఎస్ కంగ్టి మండలం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాల,మనూర్ మండలం జడ్‌పీహెచ్ హైస్కూల్,నాగల్ గిద్ద మండలం జిల్లా పరిషత్ హై స్కూల్,నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,నిజాంపేట్ మండలం నిజాంపేట్ జడ్‌పీహెచ్‌ఎస్,సిర్గాపూర్ మండలం ఎంపీడీవో కార్యాలయం న్యాల్కల్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల, రైతు వేదిక లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పారదర్శక ఎన్నికలకు సహకరించాలని కలెక్టర్ కోరారు.



## పునర్విభజనలో ప్రజల అభిప్రాయాలను పరిశీలించాలి

### రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్

**గండిపేట్, సూర్యా ప్రతినిధి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన డివిజన్ల పునర్విభజనలో ప్రజల అభిప్రాయాలను పరిగణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం కౌన్సిల్ సమావేశంలో పునర్వ్యవస్థీకరణలో భాగంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన ప్రధాన సమస్యలను ఆయన కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏర్పడిన అస్తవ్యస్తమైన సరిహద్దుల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో దాదాపు 80 వేల ఓట్లు ఉన్నాయని, ఇతర డివిజన్లతో పోల్చుకుంటే మైలార్ దేవ్ పల్లి డివిజన్ 3 డివిజన్ గా ఏర్పడాలని అన్నారు. అలాగే చిన్నగా ఉన్న నార్సింగ్ మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా ఏర్పాటు చేశారని, మణికొండలో 60 వేల జనాభా ఉన్న రెండు డివిజన్లకు మాత్రమే పరిమితం చేశారని, రాజేంద్రనగర్ ఆనుకుని ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీని మూడు డివిజన్ ల విభజించి అదే శంషాబాద్ జనాభా ఉన్న మున్సిపాలిటీలో రెండు డివిజన్లను మాత్రమే ఏర్పాటు చేశారని, ఈ అసంబద్ధమైన డివిజన్ల ఒకసారి పునః పరిశీలించి ప్రజాప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకొని డివిజన్లను ఏర్పాటు చేయాలని, వాటిని పున పరిశీలించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కౌన్సిల్లో డిమాండ్ చేశారు.

# పారిశ్రామిక అభివృద్ధికి బాట - నిమ్జ్ భూసేకరణకు వేగం



### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16: జిల్లాలో అమలవుతున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ జోన్ ( నిమ్జ్)తో పాటు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ( టీజీఐసీసి) ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిమ్జ్, రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులతో భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు చెల్లించాల్సిన పరిహారం సకాలంలో అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నిమ్జ్ ఫేజ్-I పరిధిలో మిగిలి ఉన్న భూముల స్వాధీనాన్ని వేగవంతం చేసి, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ( ఎన్ఐసిడిసి )కు వెంటనే అప్పగించాలని సూచించారు. ఫేజ్-Iలో బర్దిపూర్, యెల్గోయి గ్రామాల్లో కొంత భూమి ఇంకా స్వాధీనం కావాల్సి ఉందని, అలాగే ఫేజ్-II పరిధిలోకి వచ్చే హద్నూర్ గ్రామంలోని కొంత భాగాన్ని కూడా ఎన్ ఐ సి డి సి అవసరాల కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.ఇప్పటికే ఎన్ ఐ సి డి సికు అవసరమైన భూమిలో సుమారు 93 శాతం భూమిని స్వాధీనం చేసుకుని టీజీఐఐసీకి అప్పగించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన భూముల స్వాధీనాన్ని త్వరగా పూర్తి చేసి, ప్రాజెక్టు పురోగతికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించా రు. భూసేకరణను వేగంగా పూర్తి చేయడమే కాకుండా రైతులకు తక్షణమే ప్రయోజనం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్జ్ డిప్యూటీ తహసీల్దారు ఆనంద్ కుమార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లను కలిసిన సర్పంచ్ రమాదేవి..

**చండూర్(ప్రభాత సూర్య):-** మండలంలోని ఇడుకూడ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన, పాల్వాయి రమాదేవిశ్రవణ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఆయనను సన్మానించారు. అనంతరం నూతనంగా సర్పంచ్ గా విజయం సాధించిన, పాల్వాయి రమాదేవికి, కూసుకుంట్ల శుభాకాంక్షలు తెలిపారు..గ్రామ అభివృద్ధిలో ముందంజ ఉండాలని, తనవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగయ్య యాదవ్, నాయకులు శంతన్ రెడ్డి పాల్గొన్నారు..

## డీ లిమిటేషన్ ను పునః పరిశీలించాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్, సూర్య ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో డీ లిమిటేషన్ చేపట్టడంలో అనేక లోపాలు ఉన్నాయని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.జీహెచ్ఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో వార్డుల డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సూచనలపై జీహెచ్ఎంసీ ప్రత్యేక సమావేశంను మేయర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని చూస్తే మూడు డివిజన్లుగా చేశారన్నారు. నార్సింగి, మణికొండ, కోకాపేట్ మూడు డివిజన్లుగా విభజించారన్నారు. ఏదైతే మణికొండ ఉందో అది సుమారు లక్ష ఓట్లు ఉన్న ప్రాంతాలను 2 డివిజన్లుగా విభజించారన్నారు. ఏదైతే పాత మైలార్ దేవ్ పల్లిలో ఉన్న గగన్ పహాడ్ గ్రామాన్ని రాజీవ్ నగర్ లో చేర్చడం జరిగిందన్నారు. అదేవిధంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్లో ఉన్న ప్రేమావతిపేట్ భవానీకాలనీ రాజేంద్రనగర్ లో చేర్చడం, శంషాబాద్, శివరాంపల్లి ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీని 2 డివిజన్లు కాకుండా 3 డివిజన్లు చేయాలని, మేయర్ ను కోరారు. నార్సింగి వచ్చిన డివిజన్లో కేవలం 15000 ఓట్ల కంటే ఎక్కువ రావడం లేదని, అదే విధంగా శంషాబాద్ కొత్వాల్ గూడ అందులో ఒక్క డివిజన్లో దాదాపు 40 నుంచి 50 వేల ఓట్లు అవుతాయని అన్నారు. శంషాబాద్ ను మూడు డివిజన్లుగా విభజించితేనే చాలా బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మణికొండ అల్కాపూర్ రెండు డివిజన్లోని చూసే దాదాపుగా 40 నుంచి 50 వేల ఓట్లు అవుతుందన్నారు. దాన్ని కూడా డివిజన్లో పెంచాలని మేయర్ ను కోరడం జరిగిందన్నారు. శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ లో చేర్చడం, ఆ ప్రాంతానికి తీవ్ర అన్యాయమని వారు గళం ఎత్తారు. సరైన ప్రణాళిక వేసి అందరికీ న్యాయం జరిగే విధంగా పునర్విభజన చేయాలని అన్నారు. ఈ విషయంపై మేయర్ దృష్టి పెట్టాలని కోరినట్లు వివరించారు.

## బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

### వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు

హైదరాబాద్: ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐఅఖీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.

# శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం.....

### పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చిన ...

### బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్....



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : కొండాపూర్ మసీదు బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కంటేస్టేడ్ ఎమ్మెల్యే , ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ సమక్షంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరికి ఇది మంచి అవకాశమని, పోటీ చేయాలనుకునే వారు రేపటి నుండే ప్రజలకు చేరువవ్యేందుకు ప్రయత్నించాలని, పోటీ నిలిచే ప్రతి ఒక్కరికీ మా నుండి, పార్టీ నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. నియోజకవర్గంలో కొత్త ఓటర్లపై దృష్టి, బోగస్ ఓట్లను తొలగించడం, 21 వ తారీకు లోపు డివిజన్ల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని పార్టీ పరమైన బూత్ అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని సూచించారు, బూత్ల వారిగా రోజు ప్రజలను కలుస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ అదే విధంగా వారి సమస్యలను గుర్తించి, నాయకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్ల లో శంకుస్థాపన రాళ్ళను వేసి పనులు పూర్తి కానీ గుర్తించి ప్రభుత్వాన్ని, అధికార పార్టీ నాయకులను ప్రశ్నిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు, బి.ఆర్.ఎస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులను పార్టీలోకి ఆహ్వానించి చేరికలను ముమ్మరం చేయాలన్నారు, మొన్నటి వరకు బి..ఆర్.ఎస్ లో ఉన్న నాయకులే ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారని ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలన్నారు. శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగరవేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కలసికట్టుగా నిబద్ధతతో పనిచేసి కొత్త గా ఏర్పడిన 24 డివిజన్ల లో గెలుపుగా బాసటగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, యువ మోర్చా, మహిళా మోర్చా, ఎస్సీ, ఎస్టీ మోర్చా, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కౌన్సిల్లో తోకల శ్రీనివాస్ రెడ్డి తీరును తప్పు పట్టిన ఎస్.వెంకటేష్

**గండిపేట్, సూర్య ప్రతినిధి:** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రజల ఆశలను స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అడి ఆశలు చేశారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ వ్యాఖ్యానించారు. గ్రేటర్ కౌన్సిల్లో తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడిన తీరుపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ మీటింగ్లో తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడిన తీరును తప్పుబట్టారు. అంతా బాగానే ఉంది కానీ కనీసం ఓట్లు వేసిన మోహన్ రెడ్డి నగర్ ప్రజలను మోసం చేశారని, కనీసం పక్క డివిజన్ గురించి రాజేంద్రనగర్ లోని మిగతా డివిజన్ల గురించి మాట్లాడే ముందు మీకు ఓటు వేసిన మైలార్ దేవ్ పల్లి డివిజన్లో ఉన్న మోహన్ రెడ్డి నగర్ గురించి పట్టించుకోలేదన్నారు. వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో తోకల శ్రీనివాస్ రెడ్డి విఫలమయ్యారన్నారు. మోహన్ రెడ్డి నగర్ గురించి కనీసం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఒకపక్క శివరాంపల్లి రైల్వే గేట్ వద్ద రోడ్డుకు అడ్డంగా గోడ కట్టి ఇప్పటికే మోహన్ రెడ్డి నగర్ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆ గోడను తొలగించి వారికి రహదారి సునాయాసంగా చేద్దామన్న సోయి కూడా లేదన్నారు. ఇప్పుడు మోహన్ రెడ్డి నగర్ ను కాస్త శాస్త్రీపురం డివిజన్లో కలిపి వారికి తీరని అన్యాయం జరిగిందన్నారు. మోహన్ రెడ్డి నగర్ గురించి కౌన్సిల్ మీటింగ్లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఇక్కడి మోహన్ రెడ్డి నగర్ ప్రజలు ఓట్లు వేయలేదా, కార్పొరేటర్ కాలేదా, మీరు మోహన్ రెడ్డి నగర్ ని తీసుకుపోయి శాస్త్రీపురంలో కలిపింది మీకు తెలియదా అంటూ ధ్వజమెత్తారు. కనీసం గొంతు ఎత్తి మాట్లాడకపోవడం చాలా బాధాకరమన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల వద్దకు పరిపాలన

**వేకువజామునే ప్రజలను కలిసిన రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్**

**సమస్యలను వింటూ పరిష్కరించిన ఎమ్మెల్యే**

**భవిష్యత్తుపై ప్రజలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే.**

గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని పట్టణం లోని పలు డివిజన్లలో మంగళవారం తెల్లవారుజామునే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు. బైక్ పై వెళ్లి ప్రజలను కలిసి భవిష్యత్తుపై భరోసా కల్పించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన ప్రజా పాలన నేపథ్యంలో ఇంటింటికి, గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజల వద్దకు వెళ్లి వారు చెప్పే సమస్యలను సవినయంగా ఉంటూ పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని సిక్కుల వాడా, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ పరిసర ప్రాంతాలలో బైక్ పై తిరుగుతూ ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... మీ కుటుంబంలో ఒకడిగా ఉండే తనకు ఎప్పటికప్పుడు సమస్యలు వివరించాలని సూచించారు. అనంతరం వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటికి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. అభివృద్ధి దిశగా వెళ్లే తనకు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఎదుర్కొని ప్రజా శ్రేయస్సు ధ్యేయమని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తాత్కాలికంగా జరిగే కొన్ని ఇబ్బందులకు భవిష్యత్తులో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు. అయితే ఇందుకోసం కోట్లాది రూపాయల నిధులను కూడా సమీకరించామని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు ఉన్నారు.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన

వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల ద్వారా అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉందని అన్నారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య రంగంలో అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరులకు సంబంధించిన డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశామన్నారు. రియల్ టైమ్‌లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ద్వారా ఇంటిగ్రేట్ చేస్తున్నామని చెప్పారు. వివిధ అంశాల్లో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ ÷నాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలన్నారు. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. రోగం వచ్చిన తర్వాత తీసుకునే జాగ్రత్తల కంటే ఆ జబ్బు రాకుండా ముందస్తుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ టెక్నాలజీస్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా వైద్యారోగ్యంపై వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి ఎక్స్‌పర్ట్ గ్రూప్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.





# ప్రజల కోసం నూతన బస్సు సర్వీసు

**కాంగ్రెస్ నాయకుడు గోకరి సురేష్ గౌడ్**

**గండిపేట్, సూర్య ప్రతినిధి:** ప్రజల కోసం నూతన బస్సు సర్వీసును పునరుద్ధరించడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు గోకరి సురేష్ గౌడ్, ఆర్టీసీ డిపో డిప్యూటీ మేనేజర్ శేఖర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం కిస్మత్ పూర్ నుంచి ఓంనగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, అభ్యుదయనగర్ కాలనీల మీదుగా సుమారుగా కాళీ మందిర్ వరకు 20 కాలనీలను టచ్ చేసుకుంటూ సికింద్రాబాద్ వరకు 5 కే /188 బస్సును ప్రారంభించారు. ఈ బస్సు రోజుకు 24 ట్రిప్పుల చొప్పున తిరగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శరత్ చంద్ర, సుశీల, అనంతయ్య, ఓం నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్యాములు గౌడ్, బాలాజీ నాయక్, లక్ష్మణ్, పులికాటి స్వామి, బాల్ రాజు, హీరాలాల్ నాయక్, గోవింద నాయక్, గోపాల్ నాయక్, మహిళలు, వివిధ కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు

### మంత్రుల తొలగింపు వార్తలు అబద్ధం

### చేరికలే తప్ప తొలగింపు ఉండదన్న పిసిసి చీఫ్

**న్యూఢిల్లీ,సూర్య ప్రతినిధి:** తెలంగాణలో మంత్రిమండలి విస్తరణపై చాలా రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు త్వరలో తెరపడే అవకాశం ఉంది. జనవరిలో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం మంత్రిమండలిలో మరో ఇద్దరు మంత్రులను తీసుకోవడానికి వీలుంది, అంటే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న ఇద్దరు లేదా ముగ్గురిని తొలగిస్తారనే ప్రచారం విస్తృతంగా జరిగింది. అయితే, ఈ విషయంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.మంత్రివర్గ విస్తరణపై వస్తున్న ఊహాగానాలను మహేష్ గౌడ్ తోసిపుచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలను తప్పిస్తారనే ప్రచారం జరిగింది. దీనిపై మహేష్ గౌడ్ స్పందిస్తూ, ఆ ఇద్దరు మంత్రులు కేబినెట్‌లో కొనసాగుతారని స్పష్టత ఇచ్చారు. కేబినెట్‌లో తీసివేతలు ఉండవని, కేవలం చేరికలే ఉంటాయని ఆయన అన్న మాటలు కొందరికి ఊరట కలిగించాయి. కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించిన తర్వాతే ఆయన ఈ ప్రకటన చేశారా లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చలు జరిగాయా అనే చర్చ రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. కొంతమంది మంత్రులపై వివిధ రకాల ఆరోపణలు ఉన్నాయని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. అయినప్పటికీ, వారిని తొలగించే అవకాశం లేదని, అయితే శాఖల మార్పు మాత్రం ఉంటుందని మహేష్



కుమార్ గౌడ్ ఇండికేషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. శాఖల మార్పులు చేసే విషయంలో కాంగ్రెస్ అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుంది, అయితే ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి కూడా కొంత స్వేచ్ఛను ఇచ్చినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణలో ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయనేది ప్రధానంగా చర్చనీయాంశమైంది. ఈ పదవుల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటారా లేదంటే కేబినెట్‌లో ప్రాతినిధ్యం దక్కని జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. జనవరిలో జరగబోయే ఈ విస్తరణతో కేబినెట్ పూర్తిస్థాయిలో కొలువుదీరే అవకాశం ఉంది.

## జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

### ఎంఐఎం-బీజేపీ కార్పోరేటర్ల మధ్య వాగ్వాదం

### గెజిట్ పత్రాలు చింపి మేయర్ పోడియం వద్దకు దూకుడు

### కౌన్సిల్ వాయిదా.. బయట బీజేపీ ఆందోళన



**హైదరాబాద్,సూర్య ప్రతినిధి:** జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశంలో ప్రధానంగా వార్డుల పునర్విభజన అంశంపై చర్చ కొనసాగింది. జీహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల విలీనం చేసిన 27 మునిసిపాలిటీలతో పాటు, ప్రస్తుతం ఉన్న 150 వార్డులను 300 వరకు పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్‌పై బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కార్పోరేటర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. చర్చల సమయంలో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. దారుస్సలంలో వార్డుల విభజన జరిగిందంటూ బీజేపీ కార్పోరేటర్లు చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం కార్పోరేటర్లు అభ్యంతరం తెలిపారు. దీంతో ఎంఐఎం, బీజేపీ కార్పోరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీజేపీ కార్పోరేటర్లు గెజిటెడ్ పత్రాలను చింపి సభలో విసిరివేసి, మేయర్ పోడియం వైపు దూసుకెళ్లారు. దీనిపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గందరగోళం మధ్య పునర్విభజనపై కార్పోరేటర్ల నుంచి వచ్చిన అభిప్రాయాలు, అభ్యంతరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని మేయర్ ప్రకటించారు. అనంతరం ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సభ వాయిదా అనంతరం బీజేపీ కార్పోరేటర్లు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. రేవంత్ సర్కార్ ఎంఐఎంకు అనుకూలంగా వార్డుల విభజన చేపట్టిందని, జీహెచ్ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడ భారీగా పోలీసు బలగాలను మోహరించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భాజపా కార్పొరేటర్లు నిరసన చేపట్టారు. డివిజన్ చోరీ జరిగిందంటూ ఆందోళన నిర్వహించారు. జీహెచ్ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పులతడకగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ల పునర్విభజన గెజిట్ పత్రాలను చించేశారు. అంతకుముందు ఈ అంశంపై ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు కార్పొరేటర్లు మాట్లాడారు. డీలిమిటేషన్‌పై తమ అభ్యంతరాలను సభ దృష్టికి తీసుకెళ్లారు.

## నిజామాబాద్ జిల్లాలో కాల్పుల కలకలం

### లారీలో వచ్చిన దుండగుల కాల్పులు

### మరో లారీ డ్రైవర్ మృతి

**నిజామాబాద్,సూర్య ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలోని దేవీతండా వద్ద కాల్పులు కలకలం రేపాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. మహమ్మద్ సల్మాన్ (48) అనే వ్యక్తి తన లారీని 44వ జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంక్‌లో నిలిపి ఉంచారు. మరో లారీలో వచ్చిన ముగ్గురు దుండగులు.. నిలిపి ఉంచిన లారీలో ఉన్న సల్మాన్‌ను తుపాకీతో కాల్చి పరారయ్యారు. బాధితుడిని చికిత్స నిమిత్తం ఇందల్‌వాయిలోని ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాల్పులు జరిపిన దుండగులు తాము వచ్చిన లారీలోనే చంద్రాయన్‌పల్లి వరకు వెళ్లి అక్కడ దాబాలో లారీని వదిలేసి అడవిలోకి పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై సందీప్, పోలీసు సిబ్బంది ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## బిఎల్‌వో నిర్లక్ష్యంతో ఓట్లు కోల్పోయాం

### నార్నూర్ గ్రామస్థుల ఆందోళన

**ఆదిలాబాద్,సూర్య ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ఓటర్ జాబితా లో తమ పేర్లు లేకుండా చేసిన బూత్ లెవల్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం ఖైరదట్వా గ్రామస్థులు డిమాండ్ చేశారు. బీఎల్‌వోపై చర్యలు తీసుకోకపోతే సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. మంగళవారం ఈ మేరకు గ్రామంలోని కుమ్రం భీం విగ్రహం వద్ద గ్రామస్థులు డిమాండ్ చేశారు. బీఎల్‌వో విద్యాన్ నిర్లక్ష్యంతో ఓటర్ జాబితాలో 75 మంది ఓటు హక్కును కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 70 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకున్నా నేటికి జాబితాలో చోటు దక్కలేదని వాపోయారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించిన ఐదుగురి పేర్లు సర్పంచ్ ఎన్నికల జాబితాలో లేకపోవడం శోచనీయమన్నారు. ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసేందుకు కొందరి వద్ద బీఎల్‌వో రూ. వంద తీసుకొన్నట్లు ఆరోపించారు. అధికారులు స్పందించి బీఎల్‌వోపై తక్షణమే చర్యలతో పాటు విధుల నుంచి తొలగిస్తేనే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయిస్తామని స్పష్టం చేశారు. లేనిపక్షంలో వచ్చే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడవి భగ్ వంత్ రావ్, మరప జాకు, తోడసం మోతిరం, పేందూర్ రాము, మాడవి జయవంత్ రావు, యూత్ అధ్యక్షుడు కుమ్ర చతుర్షావ్ తదితరులున్నారు.

## సింగరేణి సిఎండిగా కృష్ణ భాస్కర్

**హైదరాబాద్,సూర్య ప్రతినిధి:** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం టీజీ జెన్‌కో సీఎండీగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగించనున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతున్న బలరాం పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్ ను నియమించారు. గతంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన కృష్ణ భాస్కర్ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని జెన్కోలో చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

# ఇండిగో సంక్షోభం .

## కుట్ర కోణంలో దర్యాప్తు




ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్ధంతరంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు. ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది.విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కీస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కీస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలెబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు.. సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది. అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

# రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు..



బీఆర్ఎస్ హయాం కంటే రెట్టింపు, 2 ఏళ్లలో రూ.1685 కోట్లు పంపిణీ తెలంగాణ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీకి సంబంధించి అరుదైన మైలురాయిని అందుకుంది. అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో 3.76 లక్షల మంది లబ్ధిదారులకు డబ్బులు అందించింది. ఆపదలో ఉన్నవారికి ఏకంగా రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయం అందించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నిధులతో పోలిస్తే.. ఇది దాదాపు రెట్టింపు అని అధికార వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇటీవలె రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ.. తాజాగా ప్రభుత్వం ముఖ్యమైన రికార్డును అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త రికార్డును దక్కించుకుంది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి 2025 డిసెంబర్ 6వ తేదీ వరకు గత రెండేళ్లలో మొత్తం 3,76,373 మంది లబ్ధిదారులకు రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయాన్ని అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఇక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు.. ఏటా సగటున రూ. 450 కోట్లు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ అయ్యేది. కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి సగటున రూ. 850 కోట్ల మేర నిధులను వెచ్చించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తోందో స్పష్టం చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇక సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సహాయం రెండు ప్రధాన విధానాల్లో అందుతోంది. మొదటిది లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) విధానం ద్వారా 27,421 మంది లబ్ధిదారులకు రూ. 533.69 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సహాయం నిమ్స్, ఎంఎన్జే క్యాన్సర్ ఆస్పత్రి వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించేందుకు విడుదల చేశారు. ఈ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో ఎక్కువగా కేసులు మంజూరు కావడం వల్ల పేదలకు అత్యాధునిక వైద్య సేవలు ఆర్థిక భారం లేకుండా అందుబాటులోకి వచ్చాయని సర్కార్ పేర్కొంది.ఇక రెండో మార్గం.. వివిధ రకాల అనారోగ్యం, రోగాలతో ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న వారు.. అక్కడ ట్రీట్మెంట్ ఖర్చులు చెల్లిస్తారు. ఆ తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుని.. తిరిగి పొందే రీయింబర్స్మెంట్ విధానం ద్వారా అందిస్తున్నారు. ఈ విధానంలో గత 2 ఏళ్లలో రాష్ట్రంలో 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.మరోవైపు.. సీఎంఆర్ఎఫ్ నిధుల పంపిణీ ప్రక్రియలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటిస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో ఏ ఒక్క దళారీ డబ్బులు దండుకునే అవకాశం లేకుండా దరఖాస్తులను పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే స్వీకరిస్తున్నట్లు తెలిపాయి. ఆధార్ ధృవీకరణ తర్వాత.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుడి పేరు, బ్యాంక్ ఖాతా వివరాలతో జారీ చేస్తున్నట్లు వెల్లడించాయి.సాధారణంగా సంవత్సరానికి రూ. 1.60 లక్షల లోపు కుటుంబ ఆదాయం ఉన్న తెలంగాణ నివాసితులు ఈ పథకానికి అర్హులు అని ప్రభుత్వం తెలిపింది. ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా పనిచేస్తున్న ఈ సీఎం సహాయ నిధి.. అనారోగ్యం కారణంగా ఆర్థికంగా కుంగిపోయే కుటుంబాలకు గొప్ప భరోసా ఇస్తూ.. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోంది.

# ముంబై స్థాయిలో హైదరాబాద్ నాలుగు కార్పొరేషన్లు

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ, పరిధిలోని 27 పెరిఫెరల్ అర్బన్ లోకల్ బాడీలను విలీనం చేషశారు. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ వార్డుల సంఖ్యను 150 నుండి 300 కు పెంచుతూ అధికారిక ఉత్తర్వులు (%+ూ%) జారీ చేసింది. పట్టణ పాలనను మరింత బలోపేతం చేయడంలో భాగంగా, ఈ విస్తరణకు అనుగుణంగా వార్డుల సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు ఉన్న 150 వార్డుల స్థానంలో ఇకపై 300 వార్డులులిలి ఉంటాయి. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేయడంతో ఈ మార్పు అనివార్యమైంది. విస్తరించిన హైదరాబాద్ పరిధిని తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణిస్తున్నారు. వార్డుల సంఖ్య పెంపు ద్వారా ప్రతి వార్డు పరిధి తగ్గి, కార్పొరేటర్లు ప్రజలకు మరింత చేరువగా ఉండటానికి, సమస్యలను త్వరగా పరిష్కరించడానికి వీలు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇది మెరుగైన పౌర సేవలు , మౌలిక వసతుల కల్పనకు దోహదపడుతుంది. ఈ నిర్ణయం తీసుకోవడానికి ముందు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా వార్డుల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర అధ్యయనం చేయించారు. ఆ నివేదిక ఆధారంగానే ఈ పెంపునకు ఆమోదం లభించింది.అయితే ఇంత పెద్ద ప్రాంతానికి ఒకే మేయర్ ఉండటం కష్టమనితర్వాత డీసెంట్రలైజ్ చేసి మూడు లేదా నాలుగు కార్పొరేషన్లుగా విభజించే ప్రణాళికలు ఉన్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం 300 వార్డులు, 300 ఎన్నికైన కార్పొరేటర్లు ఉంటారు. ఇది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టానికి అనుగుణంగా జరిగింది. ప్రస్తుతం గ్రేటర్ పరిధి 650 చ.కి.మీ.లు మాత్రమే ఉండగా, 27 మున్సిపాలిటీలు, 1 గ్రామ పంచాయతీలను కలిపిన తర్వాత ఇది 2,000 చ.కి.మీ.లకు చేరుకుంటుంది. జనాభా 1.3 కోట్లకు పైగా ఉండగా, ప్రతి వార్డులో 40,000–50,000 మందులు ఉంటారు. సర్కిల్స్ సంఖ్య 30 నుంచి 57కి పెరిగింది. ప్రతి మెర్జ్ అయిన మున్సిపాలిటీని ఒక సర్కిల్గా పరిగణిస్తారు. గ్రేటర్ విస్తరణ తర్వాత, దీనిని మూడు లేదా నాలుగు చిన్న కార్పొరేషన్లుగా విభజించే ప్రణాళికలు ఉన్నాయి. ఫలితంగా, ప్రస్తుత ఒక మేయర్ పదవి కాకుండా నాలుగు మేయర్ స్థానాలతో కార్పొరేషన్లు ఏర్పడే అవకాశం ఉంది. మూడు వందల మంది కార్పొరేటర్లతో అంటే పాలన కూడా గందరగోళంగా మారే అవకాశం ఉంటుంది. అందుకే నాలుగు కార్పొరేషన్లు చేసి..నలుగురు మేయర్లు బాధ్యతలు నిరవహించే అవకాశాలు ఉన్నాయి. వార్డుల సంఖ్య ఖరారు కావడంతో వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియను %+నవీజ% త్వరలో చేపట్టనుంది. ఈ ప్రక్రియలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిపాలనా విభాగాలతో సమన్వయం చేసుకోనుంది.

# ఆ నగరం చుట్టూ 70 కి.మీ రింగు రోడ్డు..

**మార్చిలో పనులు ప్రారంభం, మారనున్న రూపురేఖలు**




వరంగల్ నగరానికి మహర్దశ పట్టనుంది. దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న 70 కిలోమీటర్ల రింగురోడ్డు నిర్మాణానికి వచ్చే ఏడాది మార్చి నాటికి శంకుస్థాపన జరగనుంది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణంపై కేంద్రం సానుకూలత చూపడంతో.. %చీం%-563 విస్తరణతో కలిపి ఈ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.తెలంగాణ రెండో రాజధానిగా రూపుదిద్దుకుంటున్న వరంగల్ పట్టణానికి మహర్దశ పట్టనుంది. నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి త్వరలోనే మోక్షం లభించనుంది. ఇటీవల నర్సంపేటలో జరిగిన ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు కల్లా వరంగల్ రింగురోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణంపై ఆశలు చిగురించాయి. 70 కిలోమీటర్ల మేర ప్రతిపాదించబడిన ఈ రింగురోడ్డులో.. గతంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా కేవలం 29 కిలోమీటర్ల ఉత్తర భాగం మాత్రమే పూర్తి అయింది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇంతకాలం కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించలేదు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం పరిశీలనలోకి తీసుకుంది.ఉమ్మడి రాష్ట్రంలోనే వరంగల్ నగరం చుట్టూ 70 కిలోమీటర్ల రింగురోడ్డు ప్రతిపాదన వచ్చింది. ఆ సమయంలో జిల్లాల్లో అవుటర్ రింగురోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు లేవు. నేషనల్ హైవే-163 రహదారి ములుగు-ఏటూరునాగారం మీదుగా ఛత్తీస్గఢ్లోని భూపాలపట్నానికి వెళ్లాల్సి రావడంతో వరంగల్ నగరం మధ్యలో ట్రాఫిక్కు ఆటంకం కలగకుండా ఉండేందుకు బైపాస్ నిర్మాణం ఆలోచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవుటర్ రింగురోడ్డు ఆలోచనను కేంద్రానికి చెప్పగా.. ఎన్హెచ్-163 రెండు రాష్ట్రాల మధ్య కీలకమైన రోడ్డు కావడంతో మొత్తం ఔటర్ను చేపట్టలేమని కేంద్రం తెలిపింది. కేవలం బైపాస్ అవసరమైన భాగం వరకు మాత్రమే అంటే 29 కిలోమీటర్ల అవుటర్ రోడ్ నిర్మాణానికి ఎన్హెచ్ఏఐ అంగీకరించి పూర్తి చేసింది. జగిత్యాల మీదుగా ఖమ్మం వైపు వెళ్లే %చీం%-563 రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ రహదారి కూడా వరంగల్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నందున భవిష్యత్తులో మళ్లీ ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో మళ్లీ బైపాస్ ఆలోచన చేయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం మిగిలి ఉన్న అవుటర్ దక్షిణ భాగం నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్రాన్ని కోరింది. దీంతో %చీం%-563 నాలుగు లైన్ల విస్తరణ పనులతో కలుపుకొని బైపాస్ స్థానంలో రింగురోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి. మిగిలిన 41 కిలోమీటర్లలో సుమారు 33 కిలోమీటర్ల అవుటర్ భాగం నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ 70 కిలోమీటర్ల రింగురోడ్డు పూర్తి అయితే వరంగల్ పట్టణం మరింత అభివృద్ధి చెందనుంది.

# ఇంకా పదవెప్పుడు

మెగా బ్రదర్ నాగబాబుకి మంత్రి పదవి ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి ఏడాది అయింది. పోయిన సంవత్సరం సరిగ్గా ఇదే రోజున అంటే 09.12.2024 న ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో పార్టీ అధికారిక లెటర్ హెడ్ పై ఈ ప్రకటన చేశారు. అప్పటికి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో ఒకటి టీడీపీ, ఒకటి జనసేన, మరొకటి బీజేపీ తీసుకుంటాయని ప్రచారం జరిగింది. వాటిలో టీడీపీ నుండి బీద మస్తాన్ రావు, బీజేపీ నుండి %=%. కృష్ణయ్య, జనసేన నుండి కొణిదెల నాగబాబు అని అందరూ ఫిక్స్ అయ్యారు.అనూహ్యంగా టీడీపీ నుండి మరోపేరు సాన సతీష్ పేరు సీన్ లోకి రావడం తో టీడీపీ రెండు ఎంపీ స్థానాలు తీసుకొంది. సాన సతీష్ రాజ్యసభ సీటు వెనుకాల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఆశీస్సులు ఉన్నాయన్న ప్రచారం గుప్పుమంది. జగన్ హయాంలో చంద్రబాబు జైలు కి వెళ్ళినప్పుడు ఢిల్లీ వ్యవహారాల్లో లోకేష్ కి అండగా సాన సతీష్ ఉన్నారని అందుకే ఆయనకీ ఆ పదవి దక్కింది అని టీడీపీ లో చాలామంది గుసగుసలాడారు. ఇక నాగబాబు కి రాజ్యసభ సీటు ఖాళీ లేకపోవడం తో ఆయనను మంత్రిమండలి లోనికి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లిఖిత పూర్వకం గా ప్రకటించారు. అయితే అది ఇప్పటికీ ఆచరణ లోనికి మాత్రం రాలేదు2019-24 మధ్యలో జనసేన లో నాగబాబు కీలక పాత్ర పోషించారు. 2019 ఎన్నికల్లో నరసాపురం నుండి ఎంపీ గా పోటీ చేసి అప్పటి వైసీపీ ఎంపీ అభ్యర్థి రఘు రామ కృష్ణం రాజు చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా 2024 వరకూ పార్టీ తరపున కీలకం గా ఉంటూ వచ్చారు. 2024, ఎన్నికల్లో నరసాపురం నుండి పోటీ చేద్దాం అనుకుంటే అది కూటమి కోసం త్యాగం చెయ్యాల్సి వచ్చింది. అనకాపల్లి నుండి పోటీ అనుకున్నా చివరి క్షణం లో అది బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ కోసం వదిలిపెట్టాల్సి వచ్చింది. మధ్యలో ఎమ్మెల్యే గా పోటీ చేద్దాం అనుకున్నా అదికూడా కుదరలేదు. దానితో రాజ్యసభ కు పంపుదామని పవన్ భావించారు. కానీ అదికూడా సాన సతీష్ కోసం వదలాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుసగా నాగబాబుకి హ్యాండ్ ఇస్తూ ఉండడం పై అభిమానుల్లో ఏర్పడ్డ అసంతృప్తి ని చల్లార్చడానికి ఎన్నడూ లేని విధంగా రాజ్యసభ అభ్యర్థుల ప్రకటన లో భాగం గానే నాగబాబు కి మంత్రి పదవి అంటూ చంద్రబాబు నాయడు స్పష్టత ఇచ్చారు. కానీ ఏడాది దాటినా అది ప్రకటన లానే ఉండిపోయింది. అయితే ఆయన్ను ఎమ్మెల్సీ ని చేసి శాసన మండలి కి పంపారు.ఏపీ క్యాబినెట్ లో ప్రస్తుతం ఒక్క ఖాళీనే ఉంది. దానిని నాగబాబు తో భర్తీ చెయ్యాలని చంద్రబాబు అనుకున్నా చివరి నిముషం లో జన సేనాని పవన్ కళ్యాణ్ పునరాలోచన లో పడ్డారని జనసేన వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే జనసేన నుండి పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ మంత్రులు గా ఉన్నారు. వీరిలో పవన్, దుర్గేష్ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఇప్పుడు నాగబాబు కి మంత్రి పదవి అంటే ఉన్న నాలుగు మంత్రి పదవుల్లో మూడు ఒకే సామాజిక వర్గానికి ఇచ్చినట్టు అవుతుంది. దానివల్ల జనసేన కు పూర్తిగా కులముద్ర పడిపోయే అవకాశం ఉంటుందని ప్రత్యర్థులకు ఆ అవకాశం ఇవ్వడం ఎందుకు అనేది పవన్ కళ్యాణ్ ఆలోచన గా చెబుతుంటారు ఎనలిస్ట్ లు.ఒకానొక సందర్భంలో పవన్ కూడా ఇండైరెక్ట్ గా ఇదే మాట చెప్పే ప్రయత్నం కూడా చేశారు. దానితో నాగబాబుకు మంత్రి పదవి అనేది రియాలిటీ కి దూరంగా ఉండిపోయింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.



# మహేష్ బాబు రాజమౌళి కాంబో నుంచి వరుస సర్‌ప్రైజ్‌లు..

**సూ**పర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న సినిమా గురించి ఇప్పటికే సినీ ప్రపంచం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇండియన్ సినీ చరిత్రలోనే ఎన్నడూ లేని స్థాయిలో, హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సూపర్ స్కేల్ విజువల్స్, అడ్వెంచర్ థీమ్, ఇంటర్నేషనల్ టెక్నికల్ టీమ్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు రూ.1000 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించారు. ప్రతి ఫ్రేమ్ హాలీవుడ్ స్థాయిలో ఉండేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఈ సినిమా టైటిల్, మహేష్ బాబు లుక్, ఇందుకోసం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. రాజమౌళి ఇప్పటికే అభిమానులకు ఒక సూపర్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఈ సినిమాలో విలన్‌గా నటిస్తున్న పృద్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్



లుక్‌ను విడుదల చేశారు. "కుంభ" అనే అంగవైకల్యం కలిగిన వ్యక్తిగా ఆయన లుక్ రోబోటిక్ వీల్‌చెయిర్‌లో కూర్చున్న శైలిలో ఉండి, సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ లుక్ చూసి ఫ్యాన్స్ %-% "ఇది రాజమౌళి విజన్‌కి నిదర్శనం" అని కామెంట్లు చేస్తున్నారు. ఇక మరో మైండ్‌బ్లోయింగ్ సర్‌ప్రైజ్‌ను కూడా ప్లాన్ చేస్తున్నాడు జక్కన్న. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్‌ను నవంబర్ 11న విడుదల చేయనున్నారు. ఈ అప్డేట్‌ను అదే రోజు అధికారికంగా ప్రకటించి, లుక్‌ను రివీల్ చేయబోతున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. రాజమౌళి సినిమాలు ఆలస్యమైనా, అప్డేట్స్ మాత్రం వరుసగా ఇస్తున్నారని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "సినిమా ఎప్పుడో రానుందిలే కానీ, జక్కన్న ఇచ్చే సర్‌ప్రైజ్‌లు చాలు ఫుల్ ఫీలింగ్ వస్తోంది!" అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి ం మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై క్రేజ్ రోజు రోజుకి పెరుగుతోంది. ఇక నవంబర్ 11, 15 తేదీలతో ఈ ఫ్యాన్ ఫెస్టివల్ మరింత వేడెక్కనుంది!



# చక్‌దే ఎక్స్‌ప్రెస్ విడుదలలో కదలిక

మహిళల వన్డే ప్రపంచ కప్‌ను టీమ్‌ఇండియా సగర్వంగా సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో అనుష్క శర్మ నటించిన 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' మరోసారి చర్చనీయాంశమవుతోంది. అనుష్క శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా షూటింగ్ ఏడేళ్ల క్రితం పూర్తయినా ఇప్పటివరకూ విడుదలకు నోచుకోలేదు. అయితే, ఇటీవల మన అమ్మాయిలు ప్రపంచ కప్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా విడుదల చేయాలని అభిమానులు పోస్ట్‌లు పెట్టడంతో.. నిర్మాతలు దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా విడుదల కోసం నెట్‌ఫ్లిక్స్‌తో చిత్రబృందం చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' కోసం అనుకున్న దానికంటే బడ్జెట్ ఎక్కువవడంతో అభిప్రాయ భేదాలు వచ్చి సినిమా విడుదల ఆగిపోయిందని ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వన్డే ప్రపంచకప్‌ను భారత అమ్మాయిలు గెలుచుకున్న నేపథ్యంలో దీన్ని ఇప్పుడు విడుదల చేస్తే ఆదరణ సొంతమవుతుందని చిత్రబృందం భావించినట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే దీనిపై తుదినిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. భారత దిగ్గజ మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి జీవితం ఆధారంగా.. అనుష్కశర్మ ప్రధాన పాత్రధారిగా 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' రూపొందింది. ఈ చిత్రానికి ప్రొసిత్‌రాయ్ దర్శకత్వం వహించగా, కర్నేష్ శర్మ నిర్మాతగా వ్యవహరించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ప్రపంచకప్ గెలిచినప్పుడు ఈ సినిమాను విడుదల చేయాలని కోరుతూ అభిమానులు పోస్ట్‌లు పెట్టిన విషయం తెలిసిందే.

# సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన అనుపమ.. ఎందుకంటే?

సోషల్ మీడియా వేదికగా తనను వేధింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ నటి అనుపమ పరమేశ్వరన్ కేరళ సైబర్ క్రైమ్ పోలీసుల్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఓ ఇన్‌స్టా ప్రొఫైల్ కొన్ని రోజుల క్రితం నా దృష్టికొచ్చింది. నేను, నా ఫ్యామిలీ, నా సహనటులే లక్ష్యంగా అసత్య ప్రచారాలతో కూడిన పోస్టులు ఆ ప్రొఫైల్‌లో కనిపించాయి. అందులో కొన్ని మార్ఫింగ్ ఫొటోలు కూడా ఉన్నాయి. నాపై ద్వేషంతో కొన్ని ఫేక్ అకౌంట్లను కూడా ఆ వ్యక్తి సృష్టించినట్టు తెలిసి షాకయ్యా. బాధపడ్డాను కూడా.ఈ వ్యవహారం శృతి మించకూడదనే పోలీసులను ఆశ్రయించా. వారు కూడా వెంటనే స్పందించారు. చట్టవ్యతిరేకమైన ఈ చర్యలకు పాల్పడ్డ వ్యక్తిని వారు సత్వరమే కనిపెట్టారు. అయితే.. బాధ కలిగించే విషయం ఏంటంటే.. ఈ తప్పు చేసిన వ్యక్తి ఓ స్త్రీ. పైగా ఆమె 20ఏళ్ల యువతి. ఆమెది చాలా చిన్నవయసు. అందుకే.. ఆమె భవిష్యత్ పాడవ్వకూడదని వివరాలు పంచుకోవడం లేదు.' అంటూ చెప్పుకొచ్చారు అనుపమ పరమేశ్వరన్.



## రజనీకి అరుదైన గౌరవం

### అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో సన్మానం



భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్‌ఎఫ్‌ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుంది. బస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్? 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.